# ముస్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టి సారించండి

-ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వెంకటగిరి, నవంబర్ 29 ప్రభాతవార్త : మున్సిపాలిటీ అభివృద్ధిపై కౌన్సిలర్ దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కోరారు. వెంకటగిరి మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ నక్క భానుప్రియ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. కోటి రూపాయల ఆదాయం నుండి ఏడు కోట్ల రూపాయలకు మున్సిపాలిటీ ఆదాయం పెంచానని తెలిపారు. మున్సిపాలిటీలో ఖర్చులు కూడా ఆదాయం మించి ఉందని అన్నారు. మున్సిపాలిటీ ఆదాయం పెంచి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలన్నారు. గుంతలు లేకుండా రోడ్లను చేస్తామని, మున్సిపాలిటీని భ్రష్టు పట్టించారని విమర్శించారు. ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని చెప్పారు. మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ బావ నక్క వెంకటేశ్వర్రావు పెత్తనం సాగుతుందని విమర్శించారు. మున్సిపాలిటీలో ప్రభుత్వ భూములు కబ్జా గురవుతున్నాయని కౌన్సిలర్ శంకరయ్య తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయన కోరారు. సినిమా థియేటర్ మధ్యలో ప్రభుత్వ భూమిలో కట్టడాలు జరుగుతున్నా యని 9వ వార్డు కౌన్సిలర్ కళ్యాణి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. నాలుగో వార్డ్‌లో బోగస్ పట్టాలతో ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారని కౌన్సిలర్ నారాయణ తెలిపారు. మున్సిపల్ సమావేశంలో రాజకీయాల మాట్లాడకూడదని వైస్ చైర్మన్ బాలయ్యకు కౌన్సిలర్ పూజారితో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. సమావేశంలో కౌన్సిలర్లు పలు సమస్యలను అధికారులు దృష్టికి తీసుకుని వెళ్ళగా పరిష్కరిస్తామని చైర్పర్సన్ భానుప్రియ తెలిపారు. అజెండాలోని అన్ని అంశాలను ఆమోదించారు. సమావేశంలో ఇన్చార్జి కమిషనర్ వెంకట కృష్ణయ్య, వైస్ చైర్మన్ ఉమామహేశ్వరి, కౌన్సిలర్లు ఢిల్లీ బాబు, శ్రీనివాసులు, మల్లీశ్వ,రి వహీదా, దొంతు శారద తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





# మూడు నెలల్లో ముగ్గురు ఈఓలు!

-ఆలయ పాలన గాడిన పడేది ఎట్లా?
-కాణిపాకం ఆలయ ఈఓగా పెంచల కిషోర్ నియామకం



ఆలయ ఈఓగా నియమితులైన పెంచల కిషోర్

కాణిపాకం, నవంబర్ 29 ప్రభాతవార్త: కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా డిప్యూటీ కలెక్టర్ పెంచల కిషోర్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత ఆగస్టు 31నుండి కర్నూలు దేవాదాయశాఖ డిప్యూటీ కమీషనర్‌గా వున్న గురుప్రసాద్ కాణిపాకం ఆలయ ఇన్‌చార్జి ఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గురుప్రసాద్ బాధ్యతలు చేపట్టిన వారం రోజుల వ్యవధిలోనే ఆలయంలో ప్రారంభమైన స్వామివారి వార్షిక బ్రహ్మోత ్సవాలను విజయవంతంగా నిర్వహించారు. ఈనేపథ్యంలో రెవెన్యూ శాఖ జీఏడీలో పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న డిప్యూటీ కలెక్టర్ పెంచల కిషోర్‌ను డిప్యుటేషన్‌పై దేవాదాయశాఖకు బదిలీ చేస్తూ కాణిపాకం ఆలయ ఈఓగా ప్రభుత్వం నియమించింది. కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో మూడు నెలల వ్యవధిలో ముగ్గురు ఈఓలు బదిలీ వేటుకు గురయ్యారు. కాణిపాకం ఆలయ ఈఓ రెగ్యులర్ ఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎ.వెంకటేశును ఆగస్టు 12న మాతృశాఖ రెవెన్యూశాఖకు ప్రభుత్వం బదిలీ చేసింది. గత ప్రభుత్వంలో వైకాపాతో అంటకాగుతూ అత్యంత వివాదాస్పద ఈఓగా పేరు తెచ్చుకున్న ఈయనను ప్రస్తుత ప్రభుత్వం ఆలయ ప్రక్షాళనలో భాగంగా బదిలీ చేసింది. ఈమేరకు వెంకటేశు డిప్యుటేషన్‌ను రద్దు చేసి మాతృశాఖ రెవెన్యూ జీఏడీలో రిపోర్టు చేసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్వర్వులు జారీ చేశారు. దీనితో ఆలయంలో డిప్యూటీ ఈఓగా విధులు నిర్వహిస్తున్న కె.వాణి ఇన్‌చార్జి ఈఓగా బాధ్యతలు చేపట్టారు. అయితే రెండు వారాలు కూడా గడవక ముందే దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సౌమ్యుడుగా పేరు తెచ్చుకున్న పట్టెం గురుప్రసాద్‌ను ఇన్‌చార్జి ఈఓగా నియమించడంతో ఆయన గత ఆగస్టు 31న ఇన్‌చార్జి ఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈఓగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే సెప్టెంబర్ 7 నుండి ప్రారంభమైన స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాలను అందరి సహకారంతో విజయవంత ంగా నిర్వహించగలిగారు. అలాగే గురుప్రసాద్ ఈఓగా విధులు నిర్వహించిన మూడు నెల్లో ఆలయ పాలన గాడిన పడింది. అయితే ఉన్నపళంగా గురుప్రసాద్ కూడా మూడు నెలలు తిరక్కుం డానే బదిలీకి గురయ్యారు. ఈయనను ఇన్‌చార్జి ఈఓ బాధ్యతల నుండి తప్పించి నూతన ఈఓగా రెవెన్యూశాఖ జీఏడీలో పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న డిప్యూటీ కలెక్టర్ పెంచల కిషోర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో చిత్తూరు ఆర్డీఓగా, జడ్పీ సీఈఓగా పనిచేసిన అనుభవం నూతన ఈఓ పెంచల కిషోర్‌కు వుంది. అలాగే 2014లో జరిగిన స్వామివారి వార్షిక బ్రహోత్మవాల్లో అధికారుల సమన్వయకర్తగా కూడా పనిచేసిన అనుభవం ఉంది. ఆలయ అభివృద్ధితో పాటు గత ప్రభుత్వ హయాంలో ఆలయంలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రక్షాళన చేసే దిశలో భాగంగా రెవెన్యూశాఖకు చెందిన డిప్యూటీ కలెక్టర్ పెంచల కిషోర్‌ను కాణిపాకం ఆలయ ఈఓగా ప్రభుత్వం నియమించినట్లు తెలుస్తోంది. అయితే తరచూ ఈఓలను బదిలీ చేస్తుండడంతో ఆలయ పాలన గాడి తప్పే ప్రమాదముందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# హంస వాహనంపై వీణావాణిగా... శ్రీవారి పట్టపురాణి





తిరుచానూరు, నవంబర్ 29 ప్రభాతవార్త : శ్రీవారి పట్టపురాణి పద్మావతి దేవి సరస్వతి దేవి అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్స వాల్లో రెండో రోజైన శుక్రవారం రాత్రి హంస వాహనంపై సరస్వతి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని వాహన మండపం వద్ద వేంచేపు చేసి స్వర్ణ ఆభరణాలతో, వజ్ర,వైడూర్య, మణిమాణిక్యాలు మరియు పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి వీణావాణిగా హంస వాహనంపై కొలువు దీర్చారు. విద్యుత్ దీపాల నడుమ పురవీధుల్లో వీణాదారి అలివేలుమంగ భక్తును అనుగ్రహించారు. పెద్దసంఖ్యలో అమ్మవారి వారి భక్తులు కొబ్బరికాయ,కర్పూర హారతులతో శ్రీ మహాలక్ష్మి కృపాకటాక్షాలకు పాత్రులైనారు. ఈవో జె.శ్యామలరావు, జేఈవోలు వీరబ్రహ్మం మరియు గౌతమి, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్,ఏఈఓ దేవరాజులు ఆలయ అర్చకులు బాబు స్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు సుభాష్, చలపతి ,ఏవియస్ఓ సతీష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నీ స్వార్థ రాజకీయం కోసం...
# చంద్రగిరి ప్రజల్ని వాడుకోవద్దు

-చెవిరెడ్డికి హితవు పలికిన ఎమ్మెల్యే పులివర్తి నాని



తిరుపతి హెల్త్, నవంబర్ 29 ప్రభాతవార్త : చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆయన రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం.. చంద్రగిరి ఓటర్లను వాడుకోవడం మంచిది కాదని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని హితవు పలికారు. తిరుపతి ప్రెస్ క్లబ్ శుక్రవారం మీడియా ముందు టిడిపి నాయకులతో కలిసి నాని మాట్లాడుతూ ఎలమంద గ్రామంలో జరిగిన మైనర్ బాలికకు సంబంధించిన ఫోక్సో కేసు సంఘటనను చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సోషల్ మీడియాలో ఆయన రాజకీయ ప్రయోజనాల కోసం ప్రచారం చేసుకోవడాన్ని తప్పుపడుతూ ప్రశ్నించారు. న్యాయ శాస్త్రాన్ని చదివిన అడ్వకేట్ చెవిరెడ్డి ఓ మైనర్ బాలిక కుటుంబ విషయాలను బహిర్గతం చేయడం ఎంత వరకు సభభన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలన నుంచి చెవిరెడ్డి గ్లోబల్ ప్రచారం చేసుకోవడం చెవిరెడ్డికి పరిపాటిగా మారిందన్నారు. 2012లో వచ్చిన ఫోక్సో చట్టం లోని ఆంతర్యాలు తెలిసి కూడా చెవిరెడ్డి వ్యవహరించిన తీరును ఎండగట్టారు.

## ఎన్ఫీసిసిఎల్ అకౌంట్ కోసం...
# జనం పరుగులు

**కిట కిట లాడుతు్న పోస్టాఫీసులు... భలే మంచి బేరం**

*ప్రభుత్వం ఏదైనా ఇస్తుందంటే అర్హులు మాట దేవుడెరుగు, అనర్హులు ఎలాగైనా దక్కించుకోవాలని పరుగులు తీస్తారు.కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన తంతి తపాలా కార్యాలయంలో ఎన్ఫీసిసిఎల్ అకౌంట్‌ను ఓపెన్ చేసుకుంటే అందులో కేంద్ర ప్రభుత్వం రూ.1500ల చొప్పున జమ చేస్తుందని ప్రకటించారు. ఈ మేరకు శ్రీకాళహస్తి మున్సిపాలిటి పట్టణంలో అనౌన్స్ చేసారు. చివరి తేది నవంబర్ 30గా ప్రకటించటంతో జనం వేలం వెర్రిగా పరుగులు తీశారు. పట్టణంలోని తంతి తపాలా కార్యాలయం మహిళలతో కిట కిట లాడింది.ఇదే అదనుగా కొందరు కంప్యూటర్ ఆపరేటర్లు వ్యాపారంగా మలచుకున్నారు.*



శ్రీకాళహస్తి తపాలా కార్యాలయంలో అకౌంట్స్ ఓపెన్ కోసం నిరీక్షణ

శ్రీకాళహస్తి,నవంబర్ 29 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పురపాలక సంఘం రెండు రోజుల పాటు పట్టణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు అందించే పథకాలకు తప్పని సరిగా ఎన్ఫీసిసిఎల్ అకౌంటర్లను ఓపెన్ చేసుకోవాలని ప్రకటించారు. అకౌంట్ ఓపన్ చేసుకోవటానికి చివరి తేదీ నవంబర్ 30 అని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం 18 నుంచి 45 సంవత్సరాల లోపు వారి ఖాతాల్లో నెలకు రూ.1500లు జమ చేస్తారని ప్రకటించారు.అయితే తప్పని సరిగా పోస్టాఫీసులో అకౌంట్ ఉండాలని ప్రకటించారు. అకౌంట్ ఓపెన్‌కు ఇతర బ్యాంకుల్లా ఆధారాలు ఇవ్వన్నక్కర్లేదు. కేవలం ఆధార్ కార్డు కాని ఆధార్‌కార్డు నెంబర్ చెబితే చాలనటంతో మహిళలు పరుగులు తీసారు. ఈ అకౌంట్ ఓపెన్ చేసుకున్నవారికి ఎలాంటి పాస్ పుస్తకం ఇవ్వరు. కానీ కేవలం కార్డు ఎటిఎంలాంటిది ఇస్తారు. అకౌంట్ ఓపెన్‌కు పరుగులు తీసారు. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎవరికైనా ఏ బ్యాంకులో అయినా అకౌంట్ ఉంటే చాలు అక్కడకు వెళ్ళి ఎన్ఫీసిసిఎల్ లింక్ చేయమంటే చాలని చెబుతున్నారు. అయితే అవగాహన లేని ప్రజలు పరుగో పరుగు అన్నట్లు పోస్టాఫీసుకు వెళ్ళి అకౌంట్ ఓపెన్ చేయాలని సిబ్బంది మీద వత్తిడి తెచ్చారు. ఓ బహదూరుపేటకు చెందిన ఓ పోస్ట్‌మెన్ ఇదే అదనుగా తన ఇంటివద్ద ఒక కంప్యూటర్ ఒక ఫోన్ ఏర్పాటు చేసుకొని ఆ పరిసరాల్లోని వారందరి వద్ద రూ.300లు వసూలు చేసుకున్నారు. ఇది జీరో అకౌంట్.కానీ ప్రజల అవసరాలను చక్కగా ఉపయోగించుకొని ఇదో ఆదాయంగా దండుకున్నట్లు సమాచారం.

**అవగాహన కల్గించక ప్రకటనలు:**

ప్రభుత్వాలు నిరుపేదలకు అందించే పథకాలకు సంబంధించి అవగాహన కల్గించక ప్రకటనలు చేయటంతో ప్రజలు ఆరాట పడుతున్నారు. పరుగులు తీస్తున్నారు.దీనిని కొందరు తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. ఏదైనా పథకం ప్రభుత్వం నిరుపేదలకు అందించే ముందు సమగ్ర అవగాహనకు ప్రచారం చేయాలి. తరువాత అమలు చేస్తే బాగుంటుందనే అభిప్రాయం ఉంది. అలా కాకుండా ప్రకటన చేస్తే కొందరు అక్రమార్జన పరులు లబ్దిపొందుతారనటానికి తపాలా శాఖ అకౌంట్ల నమోదే నిదర్శనం.

# పరీక్షా కేంద్రాల కేటాయింపులో గందరగోళం!

-ఎస్వీయూ పరిధిలో 4 నుంచి డిగ్రీ పరీక్షలు ప్రారంభం -పక్షపాత ధోరణితో సెంటర్స్ కేటాయించారంటూ ఆరోపణలు -88 ఎగ్జామ్ సెంటర్లకు గాను 68 కుదించిన వైనం -ఖర్చు తగ్గించేందుకు కుదించామంటున్న వర్సిటీ అధికారులు





తిరుపతి విద్య, నవంబర్29 ప్రభాతవార్త: ఎస్వీయూ పరిధిలో డిసెంబర్ 4వ తేదీ నుంచి 28వ తేదీ వరకు డిగ్రీ కోర్సులకు సంబంధించి మూడవ,ఐదవ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.ఈ నేపథ్యంలో పరీక్షా కేంద్రాల కేటాయింపు ప్రక్రియపై గందరగోళం నెలకొంది.మౌళిక సదుపాయాలు పక్కగా ఉన్న కళాశాలలకు ఎగ్జామ్ నేషన్స్ సెంటర్లను కేటాయించలేదని పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి.పరీక్షా కేంద్రాల కేటాయింపుపై వర్సిటీ అధికారులు గత కొంతకాలంగా ముమ్మర కసరత్తు ప్రారంభించి ఎగ్జామ్స్ జరగబోయే కేంద్రాలను కుదించారు.గతంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 88 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తూ వస్తున్న అధికారులు,ప్రస్తుతం ఆ సంఖ్యను 20 కి తగ్గించి కేవలం 68 సెంటర్లకు అనుమతులు జారీ చేసినట్లు తెలుస్తోంది.

**-ఉమ్మడి జిల్లా సమాచారం**

ప్రైవేటు డిగ్రీ కళాశాలల సంఖ్య 104 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు 11,టిటిడీ ఆధ్వర్యంలో నడుస్తున్న కళాశాలలు 5,గతంలో ఉన్న పరీక్షా కేంద్రాలు 88,ప్రస్తుత పరీక్షా కేంద్రాలు 68 మూడవ సెమిస్టర్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు 5,250,ఐదవ సెమిస్టర్ పరీక్షలు రాయనున్న విద్యార్థులు 6,127

**-పక్షపాత ధోరణితోనే సెంటర్ల కేటాయింపు...!**

ఉమ్మడి జిల్లాలో గత 10 ఏళ్లగా పరీక్షలు నిర్వహిస్తున్న ఎగ్జామ్ సెంటర్లకు అనుమతులు ఇవ్వకపోవడం దారుణమని ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పక్షపాత ధోరణితో సామాజిక వర్గ సమీకరణాలు,అధికారపార్టీకి అండగా ఉన్న కళాశాలలకు మాత్రమే సెంటర్లు కేటాయించి, అన్ని వసతులు, ఏర్పాట్లు కలిగిన కళాశాలలకు మొండిచెయ్యి చూపిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఎటువంటి తనిఖీలు నిర్వహించకుండా వసతులు లేని కళాశాలలకు అనుమతులు కేటాయించడం సమంజసం కాదని యాజమాన్యాలు వాపోతున్నాయి.పరీక్షా కేంద్రాలను కుదించడంతో సుదూర ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలంటే విద్యార్థులు అవస్థలు తప్పవని,అధికారులు ఈ విషయం పై దృష్టి సారించి పరీక్షా కేంద్రాలను పెంచాలని వారు విన్నవిస్తున్నారు.

**-వ్యయాన్ని తగ్గించేందుకు పరీక్షా కేంద్రాల కుదింపు**
**-ప్రొఫెసర్ సీహెచ్ అప్పారావు వీసీ,ఎస్వీయూ**

గతంలో ఉన్న పరీక్షా కేంద్రాలలో 20 సెంటర్లను తగ్గించాం.పరీక్షల నిర్వహణకు పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించాల్సి వస్తోంది.దీంతో నిధుల వృధాను ఖర్చును తగ్గించే ఉద్దేశంతో పరీక్షా కేంద్రాలను కుదించాం. కేటాయించిన ఎగ్జామ్ సెంటర్లలో మౌళిక వసతులపై ఆరా తీశన తర్వాతే అనుమతులు ఇవ్వడం జరుగుతుంది.పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం.పరీక్షా కేంద్రాల కేటాయింపులో వస్తున్న ఆరోపణలు సత్యదూరం అని వీసీ అన్నారు.

# ఏనుగులు మృతి చెందకుండా చర్యలు

**- అటవీశాఖ అధికారులకు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం**



అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్

చిత్తూరు, నవంబర్ 29 ప్రభాతవార్త: అటవీ ప్రాంతాల్లో ఏనుగులు విద్యుత్ తీగల కారణంతో మృతి చెందకుండా అటవీశాఖ, విద్యుత్ శాఖ సమన్వయంతో విధులు నిర్వర్తించి పక్కా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేభవనంలో శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ, ఇఇలు, డిఇలు, ఎఇలతో ట్రాన్స్‌ఫార్మర్ల షిఫ్టింగ్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ విస్తీర్ణం కలిగిన బంగారుపాళ్యం, పలమనేరు, బైరెడ్డిపల్లి, గంగవరం, పెద్దపంజాణి, వి.కోట, పులిచెర్ల, కుప్పం మండలాల్లో 491 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు వున్నాయన్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్లతో అటవీ ప్రాంతాల్లో జీవించే వన్య, అటవీ జంతువులకు ప్రాణ హాని వుందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల అటవీ, వన్య ప్రాణులకు ప్రాణహాని కలిగే విధంగా వుంటే వాటిని జంతు నిర్మానుష్య ప్రాంతాలను గుర్తించి వాటిని స్థాన మార్పిడి చేయాలని స్పష్టం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ల స్థాన మార్పిడి చేయడానికి అటవీశాఖ, విద్యుత్ శాఖ అధికారులు జాయింట్ ఇన్స్‌పెక్షన్ నిర్వహించి దీనికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఎఫ్ఓ భరణి, ఎపిఎస్‌పిడిసిఎల్ ఇస్ఇ ఇస్మాయిల్, ఇఇ జగదీష్, డిఇలు, ఎఇలు పాల్గొన్నారు.





## ఒక్క రోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ

**- నేడు వృద్ధులు, వితంతవులు, వికలాంగులకు సామాజిక పెన్షన్లు అందజేత**

**- కలెక్టర్ సుమిత్‌కుమార్**

చిత్తూరు, నవంబర్ 29 ప్రభాతవార్త: డిసెంబర్ నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు ఒక్కరోజు ముందుగా అంటే శనివారం పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు రోజు కావడంతో ప్రభుత్వం ఒక్కరోజు ముందే అంటే నవంబర్ 30వ తేదీ లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ చేపట్టి పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజాము 6 గంటల నుండి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేపట్టాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లకు సంబంధించి 2,67,936 మంది లబ్దిదారులకు సుమారు రూ.113.31 కోట్లు పంపిణీ చేయనున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా శనివారం సచివాలయ సిబ్బంది లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్ళి వారికి పెన్షన్లు అందించడం జరుగుతుందన్నారు. పెన్షన్ లబ్దిదారులు సచివాలయాలకు వెళ్ళకుండా ఇంటి వద్దే వుండి తీసుకోవాలని కలెక్టర్ కోరారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంను మండల స్థాయిలో ఎంపిడిఓలు, పట్టణాలు, నగరాల్లో మున్సిపలల్ కమీషనర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు.

# ఆలయ ఆవరణలో ఎలాంటి ఆక్రమణలుండరాదు : ఎంఎల్ఏ

**-రూ.20లక్షలతో ప్రహరి గోడకు శంకుస్థాపన**

శ్రీకాళహస్తి,నవంబర్ 29 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయ పరిసరాల్లో ఎలాంటి నిర్మాణాలు,వ్యాపార కేంద్రాలు ఉండరాదని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆలయాధికారులకు సూచించారు.శుక్రవారం ఎంఎల్ఏ ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డితో కలసి పలు పరిశీలనలు జరిపారు.ఈ సందర్భంగా వాహనాల మండపం గోడ హద్దుకు తూర్పు నుంచి పడమరగా రాజగోపురం హద్దుల వరకు ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.20లక్షలతో టెండర్లు పిలిచారు. ఈ పనులకు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి శంకుస్థాపన చేసారు. బిక్షాల గాలిగోపురం,రంగుల గోపురం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసే సేవాటిక్కెట్లు కౌంటర్ల ఏర్పాటుకు సంబంధించి పరిశీలించారు. ఇక్కడ కొందరు నివాశస్థులు తమ గోడును విన్నవించుకున్నారు. ముఖ్యంగా కొండమిట్ట దారికి సంబంధించి అభ్యర్థించారు. అయితే ఏనుగుల మండపం వద్ద, కాశీవిశ్వనాథ్ స్వామి ఆలయం వద్ద మరుగున ఉన్న దుకాణాలను తొలగించాలని ఎంఎల్ఏ ఆదేశించారు. వారికి ప్రత్యేమ్నాయంగా ఎక్కడైనా దుకాణాలు ఇంటి స్థలాలు అందించాలని సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం అమలు చేసే మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా బిక్షాల గాలిగోపురం, రాజగోపురం మధ్య ఉన్న రోడ్డును మూసి వేస్తారు. ఈ రోడ్డు సుమారు 36 అడుగులు ఉంటుంది. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. సన్నిధివీధిలోకి రోడ్డును తేరువీధి నుంచి సన్నిధివీధిలోకి పుష్పగిరి మఠం పక్కనే సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి వివరించారు.



పూజలు చేసిన అనంతరం ఇఓతో మాట్లాడుతున్న ఎంఎల్ఏ

**శివరాత్రి నాటికి నగదు రహిత సేవలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు రాబోవు రోజుల్లో 'నగదు రహిత లావాదేవిల'కు అలవాటు పడాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. నగదు లావాదేవిలతో కొందరు దళారులు తమ అడ్డాగా మలచుకున్నారు. అలాంటి అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు నగదు రహిత సేవలను అమలు పరచనున్నట్లు వివరించారు. ఆయనతో పాటు ఇఓ టి.బాబిరెడ్డి,ఇఇ మురళీధర్‌రెడ్డి పార్టీ నాయకులు చెంచయ్యనాయుడు, విజయకుమార్ నాయుడు, కిట్టు, దుర్గా ప్రసాద్,మునికృష్ణయ్య, వాకచర్ల గుర్రప్పశెట్టి,అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు. బందోబస్తును టౌన్ సిఐ డి.గోపి పర్యవేక్షించారు.

## స్మార్ట్ లాక్ లను వాడటంతో దొంగతనాలకు చెక్



రొంపిచెర్ల, నవంబర్ 29 ప్రభాతవార్త: స్మార్ట్ లాక్‌లను వాడటం వలన దొంగతనాలకు చెక్ పెట్ట వచ్చని రొంపిచెర్ల ఎస్ఐ సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆలయాల ధర్మకర్తలకు స్మార్ట్ లాక్ లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 105 ఆలయాలు, 12 మసీదులు, 2 చర్చిలు ఉన్నాయని అన్నారు. వాటిలో విలువైన విగ్రహాలు, హుండీలు ఉన్న ఆలయాలలో స్మార్ట్ లాక్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. కావున దీనిని దృష్టిలో ఉంచుకొని ఆలయ ధర్మకర్తలు ఆలయాలకు సీసీ కెమెరాలతో పాటు స్మార్ట్ లాక్ లను వేయాలని కోరారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

**చిత్తూరు, నవంబర్ 29 ప్రభాతవార్త:** చిత్తూరు నగరంలో గంజాయి విక్రయిస్తూ పోలీసుల నుండి తప్పించుకుని పరారీలో వున్న ఆర్.శరవణను టుటౌన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టి కంఠయ్య వెల్లడించిన వివరాల మేరకు చిత్తూరు ఇరువారం ప్రాంతంలో ఈ నెల 12వ తేదీ రవితేజ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని నుండి 2 కేజీల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.మూడవ నిందితుడుగా వున్న వెంకటేష్ పరారీలో వున్నట్లు ఆయన తెలిపారు.

## నేడు జిల్లాలో వర్షాలు

- మహాబలిపురం-పాండిచ్చేరి మధ్య తీరం దాటనున్న తుఫాను
- భారీ నుండి అతిభారీ వర్షాలు

**చిత్తూరు, నవంబర్ 29 ప్రభాతవార్త:** జిల్లాలో పలుచోట్ల శనివారం నుండి రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తమిళనాడు రాష్ట్రం మహాబలిపురం-పాండిచ్చేరి, కారైకాల్-పాండిచ్చేరి మధ్య శనివారం తీరం దాటనుంది. దీని ప్రభావంతో రాయలసీమ జిల్లాల్లో రెండు రోజుల పాటు పలు ప్రాంతాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. జిల్లాలో శనివారం మధ్యాహ్నం పైబడి భారీ వర్షాలు కురిస్తే జిల్లా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తం కానుంది.

## రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి చర్యలు : అర్డీఓ

**పాలసముద్రం, నవంబర్ 29 ప్రభాతవార్త:**



మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని నగరి అర్డీఓ భవానీ తహ సిల్దారు అం౦ ఐ క౦ ఏ వారి ని ఆదేశించారు. పాలస ముద్రం తహసిల్దారు కార్యాలయంను అర్డీఓ భవానీ శుక్రవారం తనిఖీ చేశారు. రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన అర్డీఓ వారితో మాట్లాడుతూ రైతుల నుండి వచ్చిన రెవెన్యూ సమస్యలను త్వరితంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. డిసెంబర్‌లో రెండవ విడత గ్రామసభలు జరుగుతాయని, అనుమతి లేకుండా ఎక్కడా మట్టి తరలించడం, భూమి చదును చేయడం వంటివి జరుగకుండా పక్కా చర్యలు చేపట్టాలన్నారు.విద్యార్థులకు కులం, నివాసం, ఆదాయం సర్టిఫికేట్ల కోసం తహసిల్దారు కార్యాలయాల చుట్టూ ప్రదిక్షిణలు చేయకుండా వారికి సత్వరం సర్టిఫికేట్లు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు అరుణకుమారి, రీ-సర్వే డిటి ప్రవీణ్, సర్వేయర్ గణేష్, ఎంఆర్ఐ దేవి, విఆర్ఓలు శ్రీనివాసులు, రమణయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**బంగారుపాళ్యం, నవంబర్ 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జంబువారిపల్లి దళితవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంను ఆవిష్కరించారు. శుక్రవారం గ్రామానికి చెందిన వై.జగదీశ్వర్‌రెడ్డి ఈ విగ్రహంను ఆవిష్కణ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేర్వేరు ప్రమాదాల్లో... ఇద్దరు దుర్మరణం..!

**గంగవరం, నవంబరు 29 ప్రభాతవార్త :**

వేర్వేరు ప్రమా దాల్లో ఇద్దరు దుర్మరణం చెందిన సంఘ టన శుక్ర వారం మండలం లో చోటు చేసు





కుంది.అర్బన్ సిఐ ప్రసాద్ కథనం మేరకు వివరాలిలా... పల మనేరు పట్టణం పల్లివీధికి చెందిన మొగిలప్ప పెద్ద కుమారుడు చంద్ర(22)అనే యువకుడు గురువారం అర్థరాత్రి పలమనేరు వైపు నుండి కర్ణాటక రాష్ట్రం ముళబాగళ్‌కు ***బెంగళూరు, చెన్నై జాతీయ*** రహదారిపై తన ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా కర్ణాటక సరిహద్దు సమీపంలో గుర్తు తెలియని వాహనం వెనక నుండి వేగంగా ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో యువకుడి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. అలాగే శుక్రవారం సాయంత్రం మండలంలోని కొత్తపల్లె గ్రామానికి చెందిన లేట్ మునస్వామి భార్య మంగళమ్మ (50)అనే మహిళ అనారోగ్యం కారణంతో చికిత్స చేయించుకోవడానికి తమ గ్రామం నుండి అదే గ్రామానికి చెందిన గురుమూర్తి ఆటోలో పలమనేరుకు వస్తుండగా మండలంలోని గంగవరం వంతెన పక్కన సర్వీస్ రోడ్డుపై ఏర్పాటు చేసిన స్పీడు బ్రేకర్లపై వేగంగా రావడంతో ఆటోలో ప్రయాణిస్తున్న మంగళమ్మ ఆటోలో నుండి కిందకు పడిపోగానే ***ఆమె పైనే ఆటో కూడా బోల్తా పడడంతో*** ఈ ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న సిఐ సిబ్బందితో కలిసి ఘటన స్థలాలను పరిశీలించి మృతదేహాలను శవ పరీక్ష నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఆటో డ్రైవర్ గురుమూర్తి పూటుగా మద్యం సేవించి నిర్లక్ష్యంగా,అజాగ్రత్తగా,వేగంగా ఆటోను నడపడం వలనే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు పేర్కొన్నారు.

## చేతివృత్తుల వారికి ప్రధాని విశ్వకర్మ యోజన పథకం వరం

*- శాసనమండలి విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్*



**కుప్పం, నవంబర్ 29 ప్రభాతవార్త :** సమాజంలో చేతివృత్తులు నిర్వహించేవారికి ప్రధాని విశ్వకర్మ యోజన పథకం ఓ వరంలాంటిదని శాసనమండలి విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కెనరా బ్యాంక్ సమీపంలో విశ్వకర్మ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంతో కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాపార వృద్ధి, చేతివృత్తుల వారికి విశ్వకర్మ పథకంలో కేంద్రం 3లక్షల దాకా రుణాన్ని అందిస్తుందన్నారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, కౌన్సిలర్ సోమశేఖర్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ తనిఖీ

**గుడుపల్లె, నవంబర్ 29 ప్రభాతవార్త :** మండలంలోని సోడిగానిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా కేంద్రంలో పిల్లలకు అందించే పౌష్టికాహారం, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయనే నేరుగా చిన్నారులతో మమేకమయ్యారు.



## అంతర్జాతీయ ప్రతినిధుల బృందాన్ని కలసిన ఆర్టీసీ వైస్‌చైర్మన్



**కుప్పం, నవంబర్ 29 ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయ విధానాలపై అధ్యయనం కోసం కుప్పానికి విచ్చేసిన అంతర్జాతీయ ప్రతినిధుల బృందాన్ని ఎపిఎస్ఆర్‌టిసి వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం కలిశారు. కుప్పం ప్రాంతంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి వారికి వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నేత డా॥ వెంకటేష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, కౌన్సిలర్ సోమశేఖర్, ఐటిడిపి పార్లమెంటరీ అధ్యక్షుడు వినోద్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వరసిద్ధుని సేవలో సీసీఎల్‌ఏ ప్రిన్సిపల్ కార్యదర్శి



**కాణిపాకం,నవంబర్ 29 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ సీసీఎల్‌ఏ ప్రిన్సిపల్ కార్యదర్శి ముత్యాలరాజు శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో కలసి కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట ఆలయ సూపరెండెంట్ వాసు, ఐరాల తహశీల్దార్ నరేష్‌కుమార్, కాణిపాకం ఎస్సై ధరణీదర, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో సస్యరక్షణతోనే మామిడిలో అధిక దిగుబడి

**తవణంపల్లె, నవంబర్ 29 ప్రభాతవార్త:** మామిడి పంటకు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని జిల్లా ఉద్యాన అధికారి డి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అరగొండ శ్రీగౌరి శంకర కళ్యాణమండపంలో జిల్లా ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో మామిడి పంటకు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలపై మండలంలోని మామిడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మామిడిలో కవర్లు కట్టడం ద్వారా వచ్చే పంట అధికంగా నాణ్యత కలిగి మంచి దిగుబడితో మార్కెట్‌లో అధిక ధర పలుకుతుందన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన కళాశాల కీటక శాస్త్రవేత్త రామయ్య, ఏపీఎంఐపీ పీడీ బాలసుబ్రమణ్యం, జడ్పీటీసీ భారతి మదుకుమార్, సర్పంచ్ మల్లుదొరై ప్రశాంత్‌కుమార్,ఉద్యాన అధికారి సాగరిక, మండల వ్యవసాయాధికారి ప్రవీణ్‌లతో పాటు మామిడి రైతులు పాల్గొన్నారు.

## విమానాశ్రయం పేరిట జగన్ 165కోట్లు స్వాహా : మాజీ ఎమ్మెల్సీ



శాంతిపురం, నవంబర్ 29 ప్రభాతవార్త : కడప విమానాశ్రయంలో అభివృద్ధి పనుల పేరిట మాజీ సిఎం జగన్‌రెడ్డి 165కోట్లు స్వాహా చేశారని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. పరిపాలన అనుమతులు లేకనే 165కోట్ల నిధులు పక్కదారి పట్టించారన్నారు. 2023లో కడప విమానాశ్రయం పనుల బిల్లులకు గాను ఆర్థికశాఖ బిఆర్వో విడుదల చేసిందన్నారు. అయితే 2006లోనే ఆర్థికశాఖ ఇచ్చిన పరిపాలనపరమైన అనుమతులు పక్కన పెట్టారన్నారు.

## జనాన్ని ఆందోళన కలిగిస్తున్న ఒంటరి ఏనుగు

**కుప్పంరూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త :** తమిళనాడు అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఒంటరి ఏనుగు కుప్పం గ్రామీణ, రామకుప్పం మండలాల రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. కుప్పం మండలం నడిమూరు అటవీ ప్రాంతానికి చేరిన ఒంటరి ఏనుగును అటవీ అధికారులు దారి మళ్లించే యత్నం చేయగా అది మండలంలోని మిట్టపల్లి వైపు వచ్చింది. అక క్కడనుంచి నాయనూరు అటవీ ప్రాంతంకు తరిమేయగా చివరకు ఒంటరి ఏనుగు ప్రస్తుతం రామకుప్పం మండలం బళ్ల అటవీ ప్రాంతంలోకి చేరింది. దీంతో అటవీ సరిహద్దు గ్రామాల రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలే రామకుప్పం మండలంలో రైతును హతమార్చిన ఆ ఒంటరి ఏనుగే మరలా ఇక్కడకు చేరినట్లు అటవీ అధికారులు అనుమానిస్తున్నారు.

## ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**తవణంపల్లె, నవంబర్ 29 ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి ఆలయాల్లో భద్రత దృష్ట్యా తప్పనిసరిగా సీసీ కెమెరాలు, డిజిటల్ లాక్‌లను ఏర్పాటు చేసుకోవాలని స్తానిక ఎస్సై చిరంజీవి ఆయా ఆలయాల కమిటీలకు సూచించారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని వున్న ఆలయాలు, మసీదుల, చర్చిల వద్ద భద్రతపరంగా తీసుకున్న చర్యలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఆలయాల వద్ద డిజిటల్ లాక్‌లను ఏర్పాటు చేయడం ద్వారా హుండీల చోరీలను నివారించవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో స్టేషన్ రైటర్ అమీర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఒంటిల్లు నివాసి కనబడుటలేదు



**పాకాల, నవంబర్ 29 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీ రామిరెడ్డిగారి ఇండ్లు, ఒంటిల్లునివాసి బి.పద్మావతమ్మ కనబడుట లేదని మనవడు బి.జయచంద్ర నాయుడు పాకాల పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఫిర్యాదు చేశాడు. మనవడు బి.జయచంద్ర నాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేము వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నామని, నవంబరు 26వ తేదీ మంగళవారం ఉదయం సుమారు పది గంటల నుండి నానమ్మ బి.పద్మావతమ్మ (91)ఇంటికి రాలేదు. మేము చుట్టుపక్కల పరిసరాలలోనూ,బంధువుల ఇండ్లలోను విచారించిన కనబడలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధి నిధులు గోల్‌మాల్‌పై విజిలెన్స్ విచారణ

**సోమల, నవంబర్ 29 ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గత ఐదు నెలలుగా అవినీతి జరిగిందంటూ రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి ఢిల్లీలో ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికార గణం మండలంలోని 15 పంచాయతీల్లో జరిగిన పనులపై విచారణ చేపట్టారు. 15 పంచాయతీల్లోనూ పనులు జరిగిన చోటుకు అధికారులు వెళ్లి విచారణ చేపట్టనున్నారు. శుక్రవారం ఉదయం మండల కేంద్రానికి చేరుకున్న విజిలెన్స్ బృందం రికార్డు స్వాధీనం చేసుకుని క్షుణ్ణంగా విచారణ చేపట్టారు. శుక్రవారం కందూరు పంచాయతీలో జరిగిన పనులపై విచారణ చేపట్టారు. అధికారులు ఒత్తిడిలుకులోను కాకుండా సమగ్ర విచారణ చేపడితే నిజానిజాలు బయటపడే అవకాశం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు

## రేపు ఎన్ఎంఎంఎస్ ఉచిత మాదిరి పరీక్ష

**చిత్తూరురూరల్, నవంబరు 29 ప్రభాతవార్త:** స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, రెవిన్యూ డివిజన్ కేంద్రాలలో డిసెంబరు 1వ తేది ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత ఎన్ఎంఎంఎస్ మాదిరి పరీక్షను నిర్వహిస్తున్నట్లు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరోత్తమరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కుప్పం (ప్రభుత్వపాఠశాల), వికోట (బాయ్స్ హైస్కూల్), పలమనేరు ( గర్ల్స్ హైస్కూల్), చిత్తూరు (పిసిఆర్ హైస్కూల్), గంగాధరనెల్లూరు (జడ్‌పి హైస్కూల్), పూతలపట్టు (జడ్పీ హైస్కూల్), పాకాల (ప్రభుత్వ పాఠశాల), యాదమరి( ఉన్నత పాఠశాల), కాణి పాకం(ఉన్నత పాఠశాల), పుంగనూరు (బసవరాజు ఉన్నత పాఠశాల), చౌడేపల్లి(జడ్పీ హై స్కూల్) నందు మాదిరి పరీక్షను నిర్వహిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలో అక్రమంగా స్థలాలు లాక్కున్నారు



**పలమనేరు,నవంబర్ 29 ప్రభాతవార్త:** గత వైకాపా ప్రభుత్వంలో బోయకొండ దేవస్థానం పునరుద్ధీకరణ పేరుతో మా స్థలాలను అక్రమంగా లాక్కున్నారని చౌడేపల్లె మండలం దిగుపల్లె పంచాయతీ గంగాపురం ప్రజలు సిపిఎం జిల్లా వ్యవసాయ కార్యదర్శి ఓబుల్‌రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డిఓ భవానికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ బోయకొండ గంగమ్మ దేవస్థానం క్రింద చిన్నచిన్న దుకాణాలు నిర్వహిస్తూ వచ్చే భక్తులకు భోజనాలు అందించేవారమని, అయితే గత ప్రభుత్వం తమ ఇల్లు,దుకాణాలు ఉన్న భూములను దేవస్థానం పునరుద్ధీకరణ కోసం అని దౌర్జన్యంగా జేసిబిలతో కూల్చివేశారని తెలిపారు. దీంతో తాము రోడ్డున పడ్డామని కనీసం నష్టపరిహారం సైతం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై పలు మార్లు స్థానిక నాయకులు,అధికారులను ప్రశ్నించగా నూతనంగా దుకాణ సముదాయాలను ఏర్పాటు చేస్తున్నామని వాటిలో దకాణాలను కేటాయిస్తామని నమ్మించి కొంత మంది వ్యాపారుల వద్ద అధిక మొత్తంలో అడ్వాన్సులు తీసుకుని మాకు అన్యాయం చేశారుని తెలిపారు. దీనిపై గతంలో చౌడేపల్లె తహసీల్దార్, ఆర్‌డిఓ, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు.

## పథకాలపై రైతులకు అవగాహన కల్పించడి: ఎమ్మెల్యే



**పలమనేరు,నవంబర్ 29 ప్రభాతవార్త:** రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అధికారులు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఉద్యాన శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యాన శాఖ అమలు చేస్తున్న పథకాలు అధికారుల నిర్లక్ష్యంతో ఈ ప్రాంత రైతులకు అందడం లేదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రైతుల అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలమనేరు, పుంగనూరు ఉద్యానశాఖ అధికారులు లక్ష్మీ ప్రసన్న,వరప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. విలేజ్ సిరికల్చర్ అసిస్టెంట్లను వారి మాతృ శాఖ అయిన పట్టు పరిశ్రమ శాఖలో విలీనం చేయాలని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డికు వినతి పత్రం అందించారు.

## కోమాలో ఉంటూ తెలుగుదేశం కార్యకర్త మృతి!



**పెద్దపంజాణి నవంబరు29 ప్రభాతవార్త :** మండలంలోని వీరప్పల్లి పంచాయతీ ఎర్రదమ్మనపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకార్యకర్త ఉప్పత్తుల చంద్రశేఖర్(30) శుక్రవారం మృతిచెందారు.ఇతను ఈనెల 22వతేదీ ఇంట్లో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి స్పృహకోల్పోయాడు గమనించిన కుటుంబీకులు తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.అయితే అప్పటికే చంద్రశేఖర్ కోమాలోకి వెళ్ళిపోయాడు. అంబులెన్సులో బెంగుళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యలో పలమనేరు వద్ద మృతిచెందారు. చంద్రశేఖర్ మృతి విషయాన్ని పార్టీఅధినేత సిఎం చంద్రబాబు నాయుడు, లోకేష్‌ల దృష్టికి తీసుకెళ్ళుతామని కుటుంబానికి అన్నివిధాలా ఆదుకునేలా కృషిచేస్తామని స్థానిక నాయకులు తెలిపారు.

## ఎంపిడిఓచే ఎంఎస్ఎంఇ సర్వే పరిశీలన



**శాంతిపురం, నవంబర్ 29 ప్రభాతవార్త :** మండలంలోని చిన్నారిదొడ్డి గ్రామంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్ర మల సర్వేను ఎంపిడిఓ ప్రేమ్‌రాజ్‌కుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో మండలంలో ఎంఎస్ఎంఇ సర్వే ప్రారంభించామన్నారు. యూనిట్ల వివరాలు సేకరించి వాటికి ఆర్థికసాయం ప్రభుత్వం తరపున అందించి నిరుద్యోగులు ఉపాధి పొందేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యదర్శి కార్యదర్శి సుమయ, సర్పంచ్ రేణుక బాలసుబ్రమణ్యం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## నేటి నుంచి సామాజిక ఫించన్లు పంపిణీ



**తొట్టంబేడు, నవంబర్ 29 ప్రభాతవార్త :**

సామాజిక ఫించన్ల పంపిణీ ఆదివారం రావడంతో నేటి నుంచే పంపిణీచేస్తున్నట్లు డిఆర్‌డిఏ పిడి టిఎన్.శోభన్‌బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో సామాజిక ఫించన్లకు లబ్దిదారులు మొత్తం 2,64,636 మంది ఉన్నారని వీరికి నగదు రూ.12.26 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.

## గురువుకి జన్మదిన వేడుకలు నిర్వహించిన విద్యార్థులు

**తిరుపతి విద్య, నవంబర్ 29 ప్రభాతవార్త :**

తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల మరియు గోవిందరాజు స్వామి ఆర్ట్స్ కళాశాలలో అనేక సంవత్సరాలు కామర్స్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన వద్ద విద్యాబుద్దులు నేర్చుకున్న పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు గుండాల గోపినాథ్‌రెడ్డి మాట్లాడుతూ అనేక సంవత్సరాల పాటు కామర్స్ లెక్చరర్‌గా రఘునాథ్ రెడ్డి విధుల నిర్వహించారని వేల మంది విద్యార్థులను ఉన్నత స్థితికి చేర్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు,మల్లికార్జున తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి,దుగ్గాణి ప్రసాద్,సురేష్ స్వామి,నాగేశ్వరరావు మల్లారపు రవిప్రసాద్,విక్రమ్ స్వామి,కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి,రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ ఎస్ వి ఆర్ట్స్ కాలేజ్ మని మోహన్ సిద్దారెడ్డి,రిటైర్డ్ కామర్స్ లెక్చరర్ జయదేవ్,రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో...ఉభ సభాపతి రఘురామ



**తిరుమల,నవంబర్ 29 ప్రభాతవార్తప్రతినిధి:**

ఉండి ఎమ్మెల్యే, శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణమరాజు శుక్రవారం వేకువ జామున శ్రీవేంకటేశ్వర స్వామి అభిషేక సేవలో పాల్గొన్నారు. టిటిడి రిసెప్షన్ ఓఎస్‌డి సత్రానాయక్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ముగిసిన రుద్రయాగం

**తిరుపతి(రవాణ),నవంబర్ 29ప్రభాతవార్త:**



కార్తీకమాస విశేష పూజలు,హోమాల్లో భాగంగా గత 11రోజులుగా ఆలయంలో జరిపించిన రుద్రయాగం శుక్రవారం సాయంత్రం మహాపూర్ణాహుతి, మహాశాంతి అభిషేకం, కలశ ఉద్వాసన, కపిలేశ్వరస్వామి మూలవర్లకు కలశాభిషేకంతో ముగిసింది. అనంతరం సాయంత్రం శివపార్వతుల కల్యాణోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఈఓ గౌతమి, ఆలయ డిప్యూటీ ఈఓ దేవేంద్రబాబు, అర్చకులు ,భక్తులు పాల్గొన్నారు.

## చిగోరాలో కార్తీకమాస పూజలు



**తిరుపతి(రవాణ),నవంబర్ 29ప్రభాతవార్త:**

తిరుపతిలోని ఆధ్యాత్మికకేంద్ర చిగోరాలో శుక్రవారం కార్తీకమాస పూజలు జరిగాయి. లోకక్షేమం కాంక్షిస్తూ జరిపించిన పూజల్లో చిగోరా అధ్యక్షుడు చిత్తరపు హనుమంతరావు శేషగిరిరావు, భక్తులు గుండాల గోపీనాధరెడ్డి, డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, లక్ష్మీరంగనాథన్, పిఎల్ఆర్ కుమార్ పాల్గొన్నారు.

## స్థలాలను కబ్జా నుండి కాపాడండి



**వెంకటగిరి, నవంబర్ 29 ప్రభాతవార్త :** వెంకటగిరి పట్టణంలో ఉన్న కోట్లాది రూపాయల ప్రభుత్వ స్థలాలను కొందరు కబ్జా చేస్తున్నారని కాపాడాలని 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ, ఎన్జీవో కాలనీ, ఇంకా పలు ప్రాంతాల్లో ఉన్న స్థలాలను ఇప్పటికే కొందరు కబ్జా చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని ఎమ్మెల్యే రామకృష్ణ తెలిపారు.

## నేడు పించన్లు పంపిణీ

**కోట, నవంబర్ 29 ప్రభాతవార్త :** ఒకరోజు ముందుగానే ఈ నెల 30వ తేదీన పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు కోట ఎంపిడిఓ వేణు తెలిపారు. ఆయన శుక్రవారం పంచాయతీ కార్యదర్శిలతో ఆయన రివ్యూ మీటింగ్ నిర్వహించారు. డిసెంబర్ 1న ఆదివారం వస్తుండటంతో ఒక్క రోజు ఆలస్యమైతే పింఛన్‌దారులు ఇబ్బందులు పడతారని భావించి ఈ నెల 30వ తేదీన శనివారం పింఛన్ అందించనున్నట్లు తెలిపారు.

## శ్రీవారి ఆశీస్సులు మెండుగా ఉండాలి



**తిరుపతి(రవాణ),నవంబర్ 29ప్రభాతవార్త:**

బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి మల్లారపు రవిప్రసాద్‌కు వెంకన్న ఆశీస్సులు కలగాలని బిజెపి నాయకులు ఆకాంక్షించారు. నగరంలో బిజెపి పటిష్టతకు ఆయన సేవలు అభినందనీ యమన్నారు. బిజెపి నేతలు గుండాల గోపీనాధరెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, దీపక్‌యాదవ్, సురేష్‌స్వామి దుశ్శాలువతో సన్మానించారు.

## పరశురామేశ్వర స్వామిని దర్శించుకున్న శ్రీసిటీ ఎండీ



**సత్యవేడు, నవంబరు 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామివారిని శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ మాజీ చైర్మన్ బత్తుల గిరినాయుడు, ఆలయ ఈవో రామచంద్రారెడ్డిలు స్వాగతం ఏర్పాట్లు చేశారు. పరశురామేశ్వర స్వామి, ఆనందవల్లి అమ్మవారిని ఎండీ దర్శించుకున్న అనంతరం వారికి స్వామివారి ఆశీర్వచనం, ప్రసాదాలు అందించారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని శ్రీసిటీ ఎండీని స్థానికులు, భక్తులు, ఆలయ అధికారులు కోరారు.

## దటీజ్.. సిఎం చంద్రబాబు !!

**కుప్పం, నవంబర్ 29 ప్రభాతవార్త :** 35 ఏళ్లుగా తనను గెలిపిస్తూ వస్తున్న కుప్పం ప్రజల రుణం తీర్చుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరో అడుగు ముందుకేశారు.. తన సొంత నియోజకవర్గం కుప్పంలో ప్రజా సమస్యలను తానే స్వయంగా ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇందుకు రంగం సిద్ధం అయింది. కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు కుప్పం, గుడుపల్లె, శాంతిపురం, రామకుప్పం మండలాల ప్రజలు తమ సమస్యలను ఇకపై నేరుగా సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లవచ్చు. ఇందుకు గాను కుప్పం పట్టణంలోని ఎన్టీఆర్ భవన్( తెదేపా కార్యాలయం)లో ప్రజలనుంచి వినతులు స్వీకరించేందుకు గాను ప్రత్యేక ంగా 'గ్రీవెన్స్ సెల్'ను ఏర్పాటుచేయించారు. కుప్పం ప్రాంత ప్రజలు తమకు సంబంధించిన వివిధ సమస్యలను ఇదివరకే ప్రతి పదిహేను రోజులకు ఓ సారి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ప్రతి సోమవారం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌లు నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాల్లో అందిస్తున్నారు. ఈ విధులు నిర్వహించేందుకు సుమారు 15 మందికి తగు శిక్షణ కల్పిస్తున్నారు. ప్రజల ఫిర్యాదులు ముఖ్యమంత్రి కార్యాలయంకు పంపి వాటిని నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశీలించి ఆయా శాఖల అధికారులకు నిర్ణీత గడువులోగా ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయనడంలో సందేహం లేదు. ప్రజల సమస్యలు ఏయే పరిష్కార దశలో ఉన్నాయనే విషయంగా కూడా ముఖ్యమంత్రి కార్యాలయం నేరుగా పర్యవేక్షణ జరుపుతుంది. గ్రీవెన్స్ సెల్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని సైతం వినియోగించనున్నట్లు సమాచారం. త్వరలోనే కుప్పం తెదేపా కార్యాలయంలో పూర్తిసా ్థయిలో గ్రీవెన్స్ సెల్ ప్రారంభం కాను ంది. ఏది ఏమైనా కుప్పం ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి సిఎం చంద్రబాబునాయుడు చూపుతున్న చొరవ

## మాస శివరాత్రి నెల్లిచెట్టు పూజలు

వడమాలపేట, నవంబరు 29 ప్రభాతవార్త:



కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా శుక్రవారం ఆర్యవైశ్య మహిళలు తులసి, నెల్లి చెట్లకు పూజలు చేశారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో తులసి, నెల్లి చెట్ల ముందు భాగంలో లక్ష్మీదేవి చిత్రపటాన్ని మహాశివుని ప్రతి రూపాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. రుద్ర గమకాలు పటిస్తూ మహారుద్రాభిషేకం చేశారు. మధ్యాహ్నం వన భోజనాలు చేశారు.

## శ్రీ లక్ష్మి నరసింహస్వామికి విశేష పూజలు



కల్లూరు, నవంబర్ 29 ప్రభాతవార్త:

పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహిం చి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## అతీతమైనశక్తికి మోకరిల్లాలి! : రేహాన్

శ్రీకాళహస్తి,నవంబర్ 29 ప్రభాతవార్త :



సృష్టిలోని 83వేల జీవరాసుల్ని పుట్టించి నడిపిస్తున్న అతీతమైన శక్తికి మోకరిల్లి,శరణుజొచ్చాలని మన జీవిత రహస్యాన్ని తెలుసుకోవాలని హఫీజే ఖుర్ ఆన్ రేహాన్ అన్నారు. శుక్రవారం జామియా మస్జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల తరువాత ఆయన మాట్లాడుతూ మన జీవితం అశాశ్వతమైనదని పుట్టిన ప్రతి మనిషి గిట్టక మానదని చావు తరువాతి జీవితమే శాశ్వతమైనదనే సత్యాన్ని తెలుసుకోవాలన్నారు.మన చేసే పుణ్యకార్యాలు మనల్ని స్వర్గస్తుల్ని చేస్తుందని పాపాలు నరకం పాల్జేస్తుందన్నారు. మనల్ని సన్మార్గంలో నడిపించుటకు అల్లాహ్ మహమ్మద్ ప్రవక్తను పంపిచారని ఆయన జీవితాన్ని మార్గదర్శకం చేసారన్నారు. అల్లాహ్ ఆదేశాలను ఆచరించుటకు గురువులను ఆశ్రయించాలన్నారు. శ్రీకాళహస్తిలో ముస్లింలను సంప్రదాయ విద్యలను నేర్పించుటకు పాఠశాల ఉండాలని పిలుపు నిచ్చారు.

## ఆలయంలో ఆగమోక్తంగా ఆకాశ దీపం

శ్రీకాళహస్తి,నవంబర్ 29 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్బంగా శుక్రవారం భక్తి శ్రద్దలతో ఆకాశ దీపాన్ని ఆవిష్కరించారు. ఆలయంలోని కోట మండపం వద్ద ఆలయ ఇఒ టి.బాపిరెడ్డి సతీమణి టి.సుధా పాల్గొని ఆవిష్కరించారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా పౌరోహితులు అర్ధగిరి స్వామి శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. ఆలయ డెప్యూటి ఇఒ ఎన్.ఆర్.కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ సురేష్‌రెడ్డి, ఈ కార్యక్రమాల్లో పలువురు పట్టణ ప్రముఖులు,దఫేదార్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## సంతాపం...నివాళులు

శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 29 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తి మండలం పెంకుల పాడు గ్రామ దళిత వాడకు చెందిన వైకాపా నాయకుడు చుక్కల శంకరయ్య ఆనారోగ్యంతో మృతి చెందారు ఆయన మృతదేహానికి మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు నివాళులర్పించారు. ఆయన కుమారుడు చుక్కల మహేష్‌ను ఓదార్చారు. ఆయనతో పాటు ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు బుల్లెట్‌శ్యాం, మున్నారాయల్‌లు ఉన్నారు.

## పెంచుల కోనలో మాజీ ఎంఎల్‌ఏ హోమాలు

శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 29 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రాపూర్‌మండలం పెంచుల కోనలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక హోమాలు, పూజలు జరుపుకున్నారు. శుక్రవారం కార్తీక మాసం స్వాతీ నక్షత్రం సందర్బంగా ఎంతో ప్రత్యేకత ఉంది. ప్రత్యేకంగా హోమాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.వారితో పాటు మాజీ పాలకమండలి సభ్యులు సాధనమునస్వామి రాయల్ బుల్లెట్ శ్యాం రాయల్, శ్రీవారి సురేష్,మాజీ కౌన్సిలర్ ఉత్తరాజి శరవణ కుమార్, వేలూరు రమేస్, ప్రసాద్, ఈశ్వర్,సాయి తదిరులు పాల్గొన్నారు

## 7న ఊరందూరులో మెగా పెరెంట్స్ సమావేశం

శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 29 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో వచ్చేనెల 7న మెగా పెరెంట్స్ సమావేశం ఏ ర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి శుక్రవారం తెలిపారు.ఈ కార్యక్రమాలను ఓ పండగ వాతావరణంలా నిర్వహించుటకు ప్రణాళికలు సిద్దం చేసినట్లు తెలిపారు.ఈ మేరకు స్థానిక శాసనసభ్యుడు గ్రామానికి చెందిన నాయకుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిని కలసి ఈ మేరకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో రాజకుమారి, ప్రాధమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు మునీంద్ర బాబు, జాతీయ అవార్డు గ్రహిత కూనాటి సురేష్, మల్లికార్జున, మురళి, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలే ప్రధాన లక్ష్యం

తొట్టంబేడు, నవంబర్ 29 ప్రభాతవార్త :



ప్రభుత్వం నూతనంగా అందించే పథకాలను ప్రజలకు చేరడమే తమ లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి సతీష్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో పనిచేస్తున్న సతీష్‌ను నియమిస్తూ కలెక్టరేట్‌ను నియమించారు. ఈమేరకు శుక్రవారం ఆయన తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సురేంద్రనాథ్, తహశీల్దార్ యు.మధుసూధన రావు, ఇరిగేషన్ డిఈ ప్రకాష్‌రావులతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా మండల ప్రత్యేకాధికారిగా నియమితులైన సతీష్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదికను నిర్వహిస్తున్నామన్నారు. సమస్యల పరిష్కార సాధనే తన లక్ష్యమని అందరి సహకారంతో గ్రామాల్లో సమస్యలను తెలుసుకుని ఎంపిడిఓ, తహశీల్దార్‌ల సహకారంతో ముందుకు సాగుతామన్నారు.

## వచ్చేనెల 8న ఆయకట్టు ఎన్నికలు



తొట్టంబేడు, నవంబర్ 29 ప్రభాతవార్త :

వచ్చేనెల 8వ తేదీన ఆయకట్టు ఎన్నికలు నిర్వహించనున్నామని ఇరిగేషన్ డిఈఈ ప్రకాష్‌రావు తెలిపారు. మండలంలో 100 ఎకరాలు పైబడిన చెరువులు 27 ఉన్నాయని వీటికి మాత్రమే సంబందిత గ్రామాల్లో ప్రజల సమక్షంలో ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. గ్రామాల్లోని ప్రజలందరు సహకరించాలని డిఈ ప్రకాష్‌రావు తెలిపారు.

## సత్యవేడులో విద్యార్థులు నిరసన

సత్యవేడు, నవంబరు 29 ప్రభాతవార్త:



సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. ప్రధానంగా కొత్తగా కళాశాల ప్రిన్సిపాల్‌గా వచ్చిన ఆమె అనేక నిబంధనలతో తమను ఇబ్బందులు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని, ప్రతి చిన్న విషయాన్ని భూ తద్దంలో చూస్తున్నారని వారు ఆరోపించారు. శుక్రవారం రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. క్రమశిక్షణతో కూడిన చదువు చాలా అవసరమని, ఇతరులు చెప్పే మాటలు వినకుండా విద్యార్థులు చదువులపై దృష్టి పెట్టాలని ఎస్ఐ వారికి నచ్చచెప్పారు.

## మత్తుతో భవిష్యత్తు నాశనం!

### -ఎస్వీయు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ.కుసుమ

చంద్రగిరి, నవంబర్ 29 ప్రభాతవార్త:




మత్తుపధార్థాల వినియోగంతో మీ ఉజ్వలమైన భవిష్యత్తును నాశనమవుతుందని ఎస్వీయు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ.కుసుమ అన్నారు. మండల పరిధిలోని ఐతేపల్లిలో శుక్రవారం 8వ రోజు ఎస్వీయు సమాజ శాస్త్ర విభాగాధిపతి జి.జానకిరామయ్య ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు విలువల పట్ల దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐతేపల్లి, ఐతేపల్లి ఎస్సీ కాలనీలో ఇంటింటికీ వెళ్ళి జీవన ప్రమాణాలు, యువత నైపుణ్యాలు, మత్తు పధార్థాల నివారణకు చర్యలు, మహిళలకు సంబంధించి సమస్యలపై సర్వే నిర్వహించినట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారుల డేటాను సేకరించారు. ఈ క్రమంలో ప్రజలకు, యువతకు సమస్యలపై కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ బొల్లినేని డాక్టర్ ముకుంద నాయుడు, డాక్టర్ సి.రమణయ్య, డాక్టర్ ఎం.వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎస్. ప్రవీణ్, టిడిపి కార్యకర్తలు ఎస్.ఉస్మాన్, ఎస్.లతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మారుతున్న కాలానికి అనుగుణంగా బోధన

రామచంద్రాపురం, నవంబర్ 29 ప్రభాతవార్త:



మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధనలు జరగాలని సెవెన్ హిల్స్ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు అన్నారు. సెవెన్ హిల్స్ ఫార్మశీ కళాశాల, జెఎన్‌టియు సంయుక్తంగా నిర్వహించిన ప్యాకల్టీ డెవలప్‌మెంట్ ముగింపు సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతర విద్యార్థులు కావాలని, ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా, అర్ధవంతంగా బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటీవ్ డైరెక్టర్ ప్రొఫెసర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, అకడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ శరవణకుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ సతీష్ కుమార్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జ్యోతి బసిని పాల్గొన్నారు.

## న్యాయ అవగాహన సదస్సు

తిరుపతిరూరల్,నవంబర్ 29 ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు చట్టపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని శ్రీవెంకటేశ్వర లీగల్ సొసైటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం తిరుపతిరూరల్ దుర్గసముద్రంలో శ్రీవెంకటేశ్వర లీగల్ సొసైటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రాథమిక హక్కులు, వినియోగదారుల పరిరక్షణ చట్టాలు, మహిళల హక్కులు, రోజువారి జీవితంలో చట్టపరమైన జ్ఞానానికి అవసరమైన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బి.వి. వెంకటేష్‌నాయుడు, హష్వంత్, దివాకర్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 2023-24 ఆర్థిక లావాదేవీల మండల ఆడిట్

వరదయ్యపాలెం, నవంబరు 29 ప్రభాతవార్త :



వరదయ్యపాలెం ఎంపీడీఓ కార్యాలయం నందు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన లావాదేవీలపై అడిట్ నిర్వహించారు. తిరుపతికి చెందిన సీనియర్ ఆడిటర్ నరసింహులు మాట్లాడుతూ బ్యాంకు స్టేట్‌మెంట్‌లు, ఒచర్‌లు, ఎంబుక్‌లు పరిశీలిస్తున్నట్టు తెలిపారు. జనరల్ ఫండ్స్, 15వ ఫైనాన్స్‌లకు సంబందించిన నిధులు వివరాలు సరిచూస్తున్నట్టు తెలిపారు. గమనించిన అంశాలను లిఖిత పూర్వకంగా తెలియజేస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ దేశానికే శ్రీరామరక్ష

తిరుపతి హెల్త్, నవంబర్ 29 ప్రభాతవార్త :




కాంగ్రెస్ పార్టీ భారతదేశానికే శ్రీరామరక్ష అంటూ చంద్రగిరి నియోజకవర్గం నూతనంగా ఇంటికైనా, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఐరాల లోకేశ్వర్ రెడ్డి కొనియాడారు. తిరుపతి ప్రెస్‌క్లబ్ శుక్రవారం మీడియా ముందు చంద్రగిరి హస్తం నాయకులు శివశంకర్, గోపి, ఖలీల్, మళ్లీ, శివ బాలాజీ తదితరులతో కలిసి లోకేష్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ పదవి కట్టబెట్టడానికి కారుకులైన కాంగ్రెస్ అధిష్టానం రాజీవ్ గాంధీ, సోనియాగాంధీ, షర్మిల, దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, చిట్టిబాబు, వేణుగోపాల్ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## హిందువుగా పుట్టినందుకైనా హిందుత్వాన్ని కాపాడుకుందాం

తిరుపతి హెల్త్, నవంబర్ 29 ప్రభాతవార్త :




హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరూ హిందూ మతాన్ని కాపాడుకోవాలని, గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వెలగపూడి ప్రకాష్ రావు హిందూ సమాజానికి పిలుపు నిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మీడియా ముందు బిజెపి నేత నవీన్ కుమార్‌రెడ్డి, గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ సభ్యులు కిరణ్ కుమార్, శ్రీనివాస్, లండన్ రామ్‌చల్ల, రమాదేవి, కృష్ణమ్మ తదితరులతో కలిసి ప్రకాష్ రావు మాట్లాడుతూ ముస్లింలకు మక్కా, క్రిస్టియన్స్‌కు వాటికన్ సిటీలు ఎలా ఉన్నాయో, అక్కడ ఎంత నియమ నిబంధనలతో నడుచుకుంటు న్నారో అదే విధంగా నాలుగు దశాబ్దాల క్రితం మాజీ సీఎం ఎన్టీఆర్ చెప్పినట్లు తిరుమల, తిరుపతి, తిరుచానూరులను కలిపి మహా పుణ్యక్షేత్రంగా నెలకొల్పి ఇందులో మద్యం, మాంసం, ఇతర మృతస్థులు, చెడు ప్రభావాలు లేని ప్రాంతంగా నెలకొల్పాలని డిమాండ్ చేశారు.

## టీడీపీ సభ్యత్వ నమోదులో వేగం పెంచుదాం

వడమాలపేట, నవంబరు 29 ప్రభాతవార్త:



కార్యకర్తలకు భరోసా నిచ్చే టీడీపీ సభ్యత్వ నమోదులో కలసికట్టుగా వేగం పెంచాల్సి ఉందని చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి ధనంజయలునాయుడు తెలిపారు. శుక్రవారం రామసముద్రంలో సభ్యత్వ నమోదు చేయించారు. ఇదే స్ఫూర్తితో నాయకు లందరూ కలసికట్టుగా మండలంలో 5వేల సభ్యత్వాలు పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు జానా వెంకటయ్య, పెద్దబ్బ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అన్ని అర్జిత సేవలు రద్దు

**శ్రీకాళహస్తి,నవంబర్ 29 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం ఒక్క రాహుకేతుదోష నివారణ పూజలు మినహా అన్ని అర్జిత సేవల్ని రద్దు చేసినట్లు ఇఒటి.బాపిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం అష్టోత్తర శతశంఖాభిషేకం, పది రోజుల పాటు నిర్వహించిన లక్ష బిల్వార్చన, కుంకుమార్చనలను పవిత్ర జీవనది స్వర్ణముఖి నదిలో నిమజ్జనం ఉంటుందన్నారు. సాయంత్రం 7గంటలకు 'స్వర్ణమ్మ హారతులు' కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. కాబట్టి అభిషేక సేవలు రద్దు చేసినట్లు వివరించారు. రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకునే వారికి యథాతథంగా ఉంటుందన్నారు.

# తిరుపతి డివిజన్

## విమానాశ్రయంలో సిఎంఘనంగా వీడ్కోలు

నారాయణవనం, నవంబర్ 29 ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు శుక్రవారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం నుంచి విజయవాడకు బయలుదేరారు. ఈ సందర్భంగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, పూతలపట్టు ఎమ్మెల్యే కలికరి మురళీమోహన్‌లు విమానాశ్రయంకు చేరుకొని వీడ్కోలు పలికారు. వారితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యంలో పాల్గొన్నారు.

## పద్మావతీ అమ్మవారికి ఘనంగా ఊంజల్‌సేవ

నారాయణవనం, నవంబర్ 29 ప్రభాతవార్త :



నారాయణవనంలోని కల్యాణ వెంకటేశ్వరుని ఆలయంలో కార్తీక శుక్రవారంతో భక్తుల సందడి అధికమైంది. అంతకు ముందు అమ్మవారిని, స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివా హనంపై అదిరోహించి ఊరేగించారు. టిటిడి అధికారులు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందించారు.

## ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వ్యక్తి లోకనాధ

నారాయణవనం, నవంబర్ 29 ప్రభాతవార్త :



ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వ్యక్తి ఎస్‌టి లోకనాధరాయల్ అని పుత్తూరు డిప్యూటీ డిఇఒ ప్రభాకర్‌రాజు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని నారాయణవన ం బాలుర ఉన్నత పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఎస్‌టి లోకనాధరాయల్‌ను సత్కరించారు. శనివారం పదవీ విరమణను పురస్కరించుకొని శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఇఒ ప్రభాకర్‌రాజు మాట్లాడుతూ సుమారు 37 ఏళ్లపాటు ఉపాధ్యాయ వృత్తిలో పని చేసి ఎంతో మందిని ఉన్నత స్థితికి చేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఇఒ గోవిందస్వామి, హెడ్‌మాస్టర్లు సులోచన మనోహరి, ఆనందబాబు, టిటిడి ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, టిపి దొరైరాజ్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుచానూరు తెదేపా నేతచే అన్నదానం

తిరుచానూరు, నవంబర్ 29 ప్రభాత వార్త:



తిరుచానూరు తేదేపా నేత శివప్రసాద్ వెయ్యి మందికి అన్నదానం చేపట్టారు. ప్రతి సంవత్సరం శివ మాలను దరించి భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమం చేపట్టడం అనవాయితీగా వస్తున్నదని అన్నారు. సుమారు వెయ్యి మందికి ఆలయ ప్రాంగణంలోఅన్నదానంచెపట్టినట్లుతెలియ జేశారు.

## ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీ పరీక్షలు

సత్యవేడు, నవంబరు 29 ప్రభాతవార్త:



తిరుపతి ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో సత్యవేడు మండలం మదనంబేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో 9,10వ విద్యార్థులు మొత్తం 14 మంది పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షలను నిర్వహించిన ప్రజా కళావేదిక వ్యవస్థాపకులు అరవ జయపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల గురించి మాట్లాడుతూ విద్యార్థుల్లో సాహిత్యం, పుస్తక పఠనంపై శ్రద్ధ కల్పించే ఉద్దేశంతో ఈ పోటీ పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న బాబు, తెలుగు ఉపాధ్యాయులు అమర్‌నాథ్‌రెడ్డి పాటు సైన్స్ ఉపాధ్యాయులు పద్మావతి పాల్గొన్నారు.

## పంచాయతీ వేలం పాటలపై సర్వత్ర విమర్శలు

### -వాయిదా వేస్తున్నట్లు తెలిపిన కార్యదర్శి

రేణిగుంట, నవంబరు 29 ప్రభాతవార్త:



రేణిగుంట పంచాయతీ వేలం పాటల తేదీ ఖరారుపై సర్వత్ర విమర్శలు వెలువెత్తాయి. 8 నెలలుగా పంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చే సంత, కూరగాయల మార్కెట్, బస్టాండ్ పార్కింగ్ వగైరాలు, దుకాణాల వేలం పాటలు జరగలేదు. ఈ మధ్యకాలంలో తరచూ వేలం పాటలు జరగలేదంటూ అనేక మంది ఆరోపించారు. ఈ క్రమంలో పంచాయతీ అధికారులు ఆగ మేఘాలపై డిసెంబరు 2వ తేదీ వేలం పాటలు జరప నిర్ణయించారు. అతి తక్కువ గడువు ఇచ్చి వేలం పాటలు నిర్వహించడం ఏమిటంటే కొంత మంది అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ముఖ్యంగా రేణిగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి.ఆర్.రావణన్ తీవ్ర స్థాయిలో అభ్యంతరం తెలియజేశారు. ఇచ్చిన కొద్ది సమయంలో లక్షల రూపాయల విలువ చేసే సాల్వెన్సీ సర్టిఫికెట్లు ఎలా పొందగలమని సందేహం వ్యక్త పరచారు. ఎవరి లబ్ధి వేలం పాటలు నిర్వహిస్తున్నారని సూటిగా ప్రశ్నించారు. పత్రికా ప్రకటన ఇవ్వకుండా ఎలా నిర్వహిస్తారన్నది ఆయన ఆవేదన. బహిరంగంగా పత్రికా ప్రకటన ఇచ్చి పది రోజుల తరువాత వేలం పాటలు నిర్వహించాలని టీడీపీ యువనేత వార్డు మెంబరు ఎం.జి.రెడ్డి, జనసేన నాయకులు, వార్డు మెంబరు మహబూబ్ బాషా, పంచాయతీ కార్యదర్శికి అర్జి సమర్పించారు. వేలం పాటలు విషయమై కార్యదర్శి మణి కొంత మంది అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో వేలం పాటలను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రభాతవార్త ప్రతినిధికి తెలియ జేశారు. మరల ఎప్పుడు వేలం పాటలు నిర్వహించాలో త్వరలో తేదీ ఖరారు చేస్తామని తెలిపారు.

## గుజరాత్‌లో రేణిగుంట ప్రతినిధి విజయకుమార్

రేణిగుంట, నవంబరు 29 ప్రభాతవార్త:



గుజరాత్ రాష్ట్రం అహ్మద్ నగర్‌లో జరిగిన 59 జాతీయ ఆలిండియా రైల్వే రిటైర్‌మెన్ జాతీయ సదస్సుకు రేణిగుంట (తిరుపతి) ప్రతినిధిగా సీఆర్ఎస్ రిటైర్డ్ ఉద్యోగుల ఫెడరేషన్ కార్యదర్శి విజయకుమార్ పాల్గొన్నారు. సదస్సులో అనేక సమస్యలపై చర్చలు జరిగాయి. పలు సమస్యలను సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్యక్రమంలో జాతీయ నాయకులు శ్రీధర్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారుల దాడులు

రేణిగుంట, నవంబరు 29 ప్రభాతవార్త:



తిరుపతి రూరల్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు శుక్రవారం ఆకస్మిక దాడులు నిర్వహించి 65 సంవత్సరాల వృద్ధురాలిని అదుపులో తీసుకుని ఆమె వద్ద 12 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నరసానాయుడు, సబ్ ఇన్‌స్పెక్టర్ కవిశ్వర్ నాయుడు తమ సిబ్బందితో రేణిగుంట మండలం ఎస్‌వీ పురం గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తుండగా 62సంవత్సరాల వృద్ధ మహిళపై అనుమానం కలిగి అదుపులో తీసుకున్నారు. ఆమె వద్ద 12 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకుని ఆమెను కోర్టుకు పంపారు.

